విశాలాంధ్ర

తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాలు

మంగళవారం 28 ఆగస్టు 2018 12 పేజీలు


# ఉత్తమ క్రీడాకారులను వెలుగులోకి తేవాలి

## జేఎన్‌టియుకె రెక్టార్ ప్రొ. కె.పూర్ణా నందం




విశాలాంధ్ర-కాకినాడ : ఉత్తమ క్రీడాకారులను వెలుగులోకి తీసుకువచ్చేలా శిక్షణ ఇవ్వాలని జేఎన్‌టియుకె రెక్టార్ ప్రొ.కె.పూర్ణా నందం కళాశాలల ఫిజికల్ డైరెక్టర్లను కోరారు. జేఎన్‌టీయూకే అలూమ్ని ఆడిటోరియంలో సోమవారం యూనివర్సిటీ అనుబంధ కళాశాలల ఫిజికల్ డైరెక్టర్ల జనరల్ బాడీ సమావేశం జరిగింది. స్పోర్ట్స్ కౌన్సిల్ విభాగం ఆధ్వర్యంలో జరిగిన సమావేశానికి ముఖ్యఅతిథిగా రెక్టార్ పూర్ణానందం పాల్గొన్నారు. ముందుగా ఇంటర్ కాలేజీయేట్ టోర్నమెంట్స్ సెక్రటరీ డా.జీపీ.రాజు ఇంటర్ కాలేజీయేట్ టోర్నమెంట్స్ నివేదికను స్పోర్ట్స్ కౌన్సిల్ సెక్రటరీ డా.జి.శ్యామ్‌కుమార్ ఇంటర్ యూనివర్శిటీ నివేదికను సభకు అందించారు. అనంతరం రెక్టార్ ప్రొ.కె.పూర్ణానందం మాట్లాడుతూ ఆరోగ్యమే మహా భాగ్యమని, విద్యార్థులకు క్రీడల ద్వారా ఆరోగ్యం పెంపొందేలా ఫిజికల్ డైరెక్టర్‌లు చొరవ చూపాలన్నారు. విద్యార్థులకు ఆర్యోగం, క్రీడలపై ఏఆసక్తి కలిగించే బాధ్యత పూర్తిగా వ్యాయామ అధ్యాపకులదేనని పేర్కొన్నారు. గౌరవ అతిథి రిజిస్ట్రార్ ప్రొ.వి.వి.సుబ్బారావు మాట్లాడుతూ క్రీడలను ప్రోత్సహించుటకు క్రెడిట్ పాయింట్స్ ఇచ్చేలా వచ్చే విద్యా సంవత్సరం నుంచి పాఠ్య ప్రణాళికను రూపొందించేలా చర్యలు తీసుకుంటామన్నారు. అనంతరం 2017-18 విద్యా సంవత్సరంలో ఛండీఘర్‌లోని పంజాబ్ యూనివర్శిటీలో నిర్వహించిన ఆలిండియా ఇంటర్ యూనివర్శిటీ రోలర్ స్పోర్ట్స్ ఛాంపియన్‌షిప్ పోటీల్లో యూనివర్శిటీ తరపున పాల్గొని విజేతగా నిలిచారు. రెండు బంగారు పతకాలు, ఒక వెండి పతకం సాధించిన ఎం.ఎస్.వి.తేజశ్వినిని, అదే పోటీల్లో బంగారు పతకం సాధించిన ఆర్.అరుణ్‌కుమార్ తల్లిని శాలువాతో సత్కరించి ప్రశంసాపత్రం, మెమెంటోతో పాటు నగదు బహుమతిని అతిథులు అందజేశారు. సమావేశంలో యూనివర్శిటీ గేమ్స్ అండ్ స్పోర్ట్స్ అడ్మినిస్ట్రేషన్ డైరెక్టర్ ప్రొ.జి.అబ్బయ్య, ప్రోగ్రాం డైరెక్టర్‌లు, విభాగాధిపతులు, ప్రొఫెసర్‌లు, అనుబంధ కళాశాలల ఫిజికల్ డైరెక్టర్‌లు, విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.